ప్రజలందరికీ ప్రభుత్వ ఫలాలు అందిస్తాం

● కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

ధరూరు/ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 21 : ప్రజలందరికీ ప్రభుత్వ ఫలాలు తప్పకుండ అందిస్తామని కలెక్టర్ సంతో ష్‌కుమార్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. మంగ ళూరం మండలంలోని మన్నాపురం, ధ రూరు గ్రామాల్లోని గ్రామ సభలను వారు సం దర్శించి లబ్ధిదారులకు మంజూ రైన ప్రభుత్వ స్కీముల ప్రొసిడిం గ్‌ను అంద జేశారు. అలాగే ఎర్రవల్లి మండలంలోని వేముల గ్రామంలో రై తువేదికలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభ నిర్వ హణను కలెక్టర్ సంతోష్ కుమార్ తని ఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ గ్రామసభలో సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రైతుభ రోసా, ఇందిర మ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిర మ్మ ఇండ్ల పథకాల అమలుకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, తాసీల్దార్ వెంక ట్‌ేశ్వర్లు, మాజీ వైస్‌ఎంపీపీ సుదర్శన్ డ్డి, మాజీ ఎంపీటీసీ విజ య్‌కుమార్, దౌలన్న, మాజీ సర్పంచ్ శ్రీనివా ర్‌రెడ్డి, రామన్న, పంచా యతీ కార్యదర్శి రాధాకృష్ణారెడ్డి, స్థానిక నాయ కులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీరాములు, వెంకటేశ్వ ర్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులను ఎంపిక చేసేందుకు గ్రామసభలు

అయిజ రూరల్, జనవరి 21 : అర్హులను ఎంపిక చేసేందుకే గ్రామ సభలు నిర్వ హిస్తున్న ట్లు తాసీల్దార్ జ్యోతి పేర్కొన్నారు. మంగళవా రం మండలంలోని సంకాపురం, ఈడి గోనిప ల్లి, వెంక టాపూర్, నౌరోజీక్యాంపు, కిష్టా పూర్ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఇం దులో భాగంగా ఈడి గోనిపల్లిలో నిర్వ హించిన గ్రామ సభకు తాసీల్దార్ జ్యోతి హాజరై మాట్లా డారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల కు సంబంధించిన లబ్ధిదారుల పేర్లను విని పిం చారు. సంకా పూర్‌లో శాంతినగర్ సీఐ టాటా బాబు, ఇన్‌చార్జి ఎస్సై శ్రీనివాస్ గ్రామ సభను పర్య వేక్షణ చేశారు.

గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ

అయిజ, జనవరి 21 : అయిజ మున్సిపాలి టీతోపాటు మండలంలోని కుటుకనూర్, కొత్త పల్లి గ్రామాల్లో మంగ ళూరం గ్రామ సభలను నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటయ్య, కమిషనర్ రాజయ్య ప్రజల నుం చి దరఖాస్తులను స్వీకరించారు. ఆయా సభల్లో ప్రస్తుతం గుర్తించిన జాబితాలను ప్రక టించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ న ర్సిం హులు, ఆర్‌ఐ రజినికాంత్‌రెడ్డి, ఎంపీవో మహేశ్, మేనేజర్ అశోక్‌కుమార్‌రెడ్డి, ఏఈ వోలు, ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కొత్తకోట, జనవరి 21 : ఈనెల 26 నుంచి ప్రభుత్వం అమలు చేయనున్న పథకాలు అర్హు లందరికీ అందుతాయని మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని చావిడి వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన గ్రా మసభకు ఆయన ముఖ్య అతి థిగా హాజరై మా ట్లా డారు. ఎవరికైనా అర్హత ఉండి ప్రభుత్వ ప థకాలు అందకుంటే గ్రామసభలో దరఖాస్తు పె ట్టు కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా ము

ఎర్రవల్లి చౌరస్తా : వేములలో దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

న్సిపల్ కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసి న ప్రజాపాలన కార్యక్రమం ఆలస్యంగా ప్రారం భ మైంది.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, జనవరి 22 : పెబ్బేరు మండలం లోని ఆయా గ్రామాల్లో ప్రజాపాలన గ్రామస భలు జరిగాయి. రంగాపురం, కంచిరావుపల్లి లో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పథకాలపై మండల ప్రత్యేక అధికారి ప్రమోదిని సభల్లో చదివి విని పించారు. కార్యక్రమంలో తాసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో రవీంద్రలు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, జనవరి 21 : మండలంలోని పా ల్వాయి, సద్దలోనిపల్లి, చర్లగార్లపాడు, కుర్తిరా వుల చెర్వు, మద్దెలబండ, నీలిపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజ నేయురెడ్డి, తాసీల్దార్ మొహి నుద్దీన్, ఎంపీవో రాజ శేఖర్, ఏపీఎం నరేశ్, ఏ వో రాజశేఖర్, ఏఈవోలు పాల్గొన్నారు.

గట్టులో..

గట్టు, జనవరి 21 : మండలంలోని తుమ్మ ల చెర్వు, బస్సాపురం, సల్కాపురం, గొర్ల ఖాన్ దొడ్డి, మాచర్ల, మల్లంపల్లి గ్రామాల్లో ప్రజాపా లన గ్రామసభలను నిర్వహించారు. కార్యక్ర మంలో మండల ప్రత్యేకాధికారి గోవిందయ్య, తాసీల్దార్ వీరభద్రప్ప, ఎంపీడీవో చెన్నయ్య, డీటీ శివ శంకర్, మండల వ్యవసాయా ధికారి హనుమం తరెడ్డి, ఆర్‌ఐలు రాజు, కృష్ణ, ఏపీ వో స్వామి, పంచాయతీ కార్యదర్శులు, ఏఈ వోలు పాల్గొన్నారు.

బలిజపల్లిలో..

పెద్దమందడి, జనవరి 21 : ప్రభుత్వ పథ కాల అమలులో గ్రామసభల ద్వారానే అర్హుల ను గుర్తించాలని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊరుకు నేమీ లేదని బలిజపల్లి మాజీ సర్పంచ్ జయంతి, గ్రామస్తులు మంగళవారం జరి గిన గ్రామసభలో అగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి పథకంలో గ్రామసభలు పెట్టి గ్రామసభల్లోనే అ ర్హులను ఎంపిక చేయాలని వారు అధికారు లకు సూచించారు. ఇందిరమ్మ కమిటీ అని, ఏదో వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊరు కు నేమీ లేదని, అర్హులైన వారిని గ్రామసభలోనే గుర్తించాలని గ్రామస్తులు తీర్మానం చేసి ఎంపీ వోకు తీర్మాన పత్రాన్ని అంద జేశారు. కార్యక్ర మంలో అధికారులు, గ్రామస్తులు ఉన్నారు.

వీపనగండ్లలో..

వీపనగండ్ల, జనవరి 21 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథ కాల లబ్ధిదారులను గుర్తించి అర్హులైనవారంద రికీ న్యాయం చేస్తామని తాసీల్దార్ వరలక్ష్మి అన్నా రు. మంగ ళూరం మండల కేంద్రం తో పాటు మండలంలోని బొల్లారం, కొర్లకుంట, రంగవరం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిం చారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రావు, ఎంఈవో నర్సింహ పాల్గొన్నారు.

అలంపూర్‌లో..

అలం పూర్, జనవరి 21 : రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ అన్నారు. మొదటి రోజు మున్సిపాలిటీలోని 1, 2, 3, 4వ వార్డుల్లో గ్రామ సభలను ప్రారంభించారు.

ధరూరు : గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల

అయిజరూరల్ : ఈడిగోనిపల్లి గ్రామ సభలో

కొత్తకోట : మాట్లాడుతున్న పల్లెపాగు ప్రశాంత్

బలిజపల్లిలో అధికారులను నిలదీస్తున్న మాజీ సర్పంచ్

గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

● కలెక్టర్ ఆదర్శ్ సురభి

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, జనవరి 21(నమస్తే తెలంగాణ) : జనవరి 26న జిల్లాలో నిర్వ హిం చబోయే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించేం దుకు ఏ ర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్ట రేట్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26న జిల్లాలో నిర్వహించబోయే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏ ర్పాట్లు చేయాలని ఆదేశించారు. వేడుకలను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, వెంక ట్‌ేశ్వర్లు, ఏఆర్ అదనపు ఎస్పీ వీరా డ్డి, జెడ్పీ సీఈవో యాద య్య, భానుప్రకాశ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఆర్డీవో ఉమాదేవి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిజమైన లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు

● అదనపు కలెక్టర్ వెంకట్‌ేశ్వర్లు

కొత్తకోట, జనవరి 21 : సంక్షేమ పథకా లు నిజ మైన లబ్ధిదారులకే అందాలనే ఉద్దే శ్యంతో అధికారులు క్షేత్ర స్థాయిలో తిరిగి అర్హులైన వారి జాబితా రూపొందించినట్లు అదనపు కలెక్టర్ వెంక ట్‌ేశ్వర్లు అన్నారు. జ నవరి 26 నుంచి ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హు లైన ప్రతి లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ధి చేకూర్చేందుకు గ్రామ సభలు ఏర్పాటు చే శామన్నారు. ఇందులో భాగంగా మంగళ వారం మొదటి రోజు కొత్త కోట మండలం కానాయపల్లిలో జరిగిన గ్రామ సభకు అద నపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మా ట్లా డారు.

దరఖాస్తులకు ఆహ్వానం

వనపర్తి టౌన్, జనవరి 21 : మైనార్టీ గు రుకుల పాఠశాలలో 2025-26 విద్యా సం వత్సరానికి గానూ 5వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలు పొందేందుకు ఆన్‌లైన్‌లో దర ఖా స్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షే మ అధికారి మంగళవారం ప్రకటనలో తెలి పారు. వనపర్తి జిల్లాలో మూడు మైనార్టీ పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశం, 6,7,8 తరగతులలో మిగిలిన మైనార్టీలు, క్రిష్టియ న్లు, బౌద్ధులు, సిక్కులు, పార్శీలు దర ఖా స్తు చేసు కోవచ్చన్నారు. ఇంటర్‌లో బైపీసీ, ఎంపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సులకు దర ఖాస్తు చేసుకోవచ్చని, ఆన్ లైన్‌లో https://tmreistelangana.cgg.gov.in వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నా రు. లేదా సంబంధిత కళాశాలల్లో ప్రిన్సిపా ల్‌కు ఫిబ్రవరి 28వ తేదీలోగా దర ఖాస్తు చే సు కోవాలని తెలిపారు. వివరాలకు 9666 862937, 9154365033 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

23న ఉద్యోగ మేళా

ఈనెల 23న జిల్లా కేంద్రంలో ఉద్యోగ మేళా నిర్వ హిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయి మెంట్ అధికారి మహ్మద్ జానీపాషా తెలి పారు. నాలుగు ప్రైవేట్ కంపెనీల్లో పనిచే సేం దుకు 460 ఉద్యోగ ఖాళీల భర్తీ నిర్వ హించనున్నట్లు చెప్పారు. గురువారం ఉద యం 10:30 గంటలకు పీఎంకేకే సెంటర్ రామాలయం వద్ద ఉన్న శిశుమందిర్ పాఠ శాల వద్దకు ఆసక్తి గల అభ్యర్థులు డీఫార్మ సీ, బీ ఫార్మసీ, ఎంఫార్మసీ, ఎస్‌ఎ సీ, ఇం టర్, డిగ్రీ పాసైన ధ్రువపత్రాలతో, 18 నుంచి 35 సంవత్సరాల వయసు ఉన్న అ భ్యర్థులు ఆధార్‌కార్డు, బయోడేటా ఫామ్‌తో ఉద్యోగ మేళాలో పాల్గొనాలని చెప్పా రు. వివరాలకు 9948568830, 9550 205227ను సంప్రదించాలన్నారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏ కు మార్చాలి

కొత్తకోటలో బైకు ర్యాలీ నిర్వహిస్తున్న సభ్యులు

కొత్తకోట, జనవరి 21 : ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలని చే స్తున్న ప్రజా చైతన్య బస్సు యాత్ర మంగ ళవారం కొత్త కోటకు చేరుకున్నది. ఈ సంద ర్భంగా దేవదకద్ర నియోజకవర్గంలో ఉన్న వివిధ మండలాలకు చెందిన ముదిరాజ్ నాయకులు బైకుపై ర్యాలీగా వచ్చి, యాత్ర సభ్యులకు సంఘీభావం తెలిపారు. ఈ సం దర్భంగా ముదిరాజ్ సంఘాల జిల్లా నా యకుడు శివ ముదిరాజ్ మాట్లాడుతూ వ చ్చే స్థానిక ఎన్నికల్లో ముదిరా జ్‌లకు అధిక సంఖ్యలో అవకాశాలు కల్పించాలన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

అయిజ రూరల్, జనవరి 21 : అయిజ పట్టణ సమీపంలో కట్ట కిం ది తిమ్మప్ప ఆల యం సమీపంలో గద్వాల రహదారిపై సో మవారం రాత్రి జరి గిన బైక్ ప్రమాదంలో బింగిదొడ్డి గ్రామానికి చెందిన కుర్వ వీరాం జ నేయులుకు తీవ్ర గాయాల య్యాయి. దీం తో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం క ర్నూలు దవా ఖానకు తరలిం చా చికిత్స పొందుతూ మంగ ళవారం మృతి చెందా డు. ఉన్న ఒక్కగా నొక్క కుమారుడు మృతి చెందడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగి పో యింది.

మానవపాడులో..

మానవపాడు, జనవరి 21 : మద్యానికి బానిసై పురు గు మందు తాగి చికిత్స పొందుతున్న వ్యక్తి సోమవారం రాత్రి మృ తిచెందాడు. ఎస్సై చంద్రకాంత్ కథనం మే రకు మండలంలోని చిన్న పోతులపాడు గ్రా మానికి చెందిన బొలారం శివ (45) మ ద్యానికి బానిసఅ య్యాడు. మద్యం తాగవ ద్దని, ఆరోగ్యం పాడ వుతుందని భార్య చె ప్పిందుకు గత డిసెం బ్ 12వ తేదీన పురు గుల మందు తాగాడు.

గమనించిన కుటుంబ సభ్యులు శివను చికిత్స నిమ్తితం కర్నూ లు ప్రభుత్వ దవా ఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెంది నట్లు ఎస్సై తెలిపారు. మృతిడి భార్య ఈశ్వ రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు ఎస్సై పేర్కొన్నారు.

కేసు నమోదు

దరూరు, జనవరి 21 : పీడీఎస్ బియ్యా న్ని అక్రమంగా నిల్వ ఉంచిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అబ్దుల్ షుకూర్ తెలిపారు. మండలంలోని జాంపల్లి గ్రా మంలో మంగ ళూరం తిమ్మన్న ఇంటి వ ద్ద, ధరూరు మండల కేంద్రానికి చెందిన ఎరుకలి అంజనప్ప నిల్వ ఉం చిన పీడీఎస్ బియ్యాన్ని, నమ్మద గొ సమాచారం మేర కు రైడ్ చేసి, బియ్యాన్ని సీజ్ చేసి అంజన ప్పపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు

● ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

పెద్దమందడి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

పెద్దమందడి/గోపా డీట, జనవరి 21 : పార్టీలక తీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందిస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. మంగళవారం పెద్ద మందడి మండలంలోని దొడగుం టపల్లి, చిన్నమందడి, చీకర్‌చెట్టుతండా, ముందరి తం డాల్లో నిర్వ హించిన గ్రామసభలకు కలె క్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్ట ర్ సంచిత్ గంగ్వార్‌లతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాబితాలో పేర్లు రానివారు కూడా రేషన్‌కా ర్డులకు, ఇందిరమ్మ ఇండ్లకు, వ్యవసాయ కూలీలకు ఇంది రమ్మ భరోసా పథకం కూడా తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. గోపా డీట మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. గోపాల్‌పేట మండల కేంద్రంలో జరి గిన గ్రామ సభలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. పార్టీలక తాతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామ న్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ తిలక్ కుమార్‌రెడ్డి, ఎంపీ డీవో శంకర్, ఎంఈవో శ్రీనివా స్‌గౌడ్, ఏవో కరుణశ్రీ, స త్యశీలారెడ్డి, పర్వ తాలు, ఎంపీడీ వో, తాసీల్దార్, ప్రత్యేకా ధికారి, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, తదితరు లు పాల్గొన్నారు.

ఖిల్లాఘణపురంలో..

ఖిల్లా ఘణపురం, జనవరి 21 : జనవరి 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎంపిక చేసి లబ్ధి చేకూర్చేం దుకు గ్రామ సభలు ఏర్పాటు చేశామని కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. మంగ ళూరం మండలంలోని ఉప్పరిపల్లిలో నిర్వ హించిన గ్రామసభకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథ కాలు నిజమైన లబ్ధిదారులకే అందాలనే ఉద్దేశ్యంతో అధికా రులు క్షేత్రస్థాయిలో తిరిగి అర్హులైన వారి జాబితాను రూపొందిం చమున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివా స్‌గౌడ్, మండల ప్రత్యేకా ధికారి సుధీర్ డ్డి, తాసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, పంచా యతీ కార్యదర్శి పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి

గద్వాలఅర్బన్/జెడ్పీ సెంటర్, జనవరి 21 : ఫిబవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనాన్ని అమలు చేయాలని తెలంగా ణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు కాంత మ్మ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగ ళవారం జిల్లా కేంద్రంలోని నోబెల్ స్కూల్ నుంచి పాదయా త్ర ప్రారం భించి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వ హించి కలెక్టర్ కార్యాలయ సూపరిం టి డె ట్‌కు వినతిప త్రం అంద జేశారు. రానున్న అసెంబ్లీ సమా ళాలలో ఆశల కు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేల వేతనం నిర్ణయించి అమ లు చేయాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్(సీఐటీ యూ అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు పద్మ, కార్యదర్శి సు నీత డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగ ళవారం జిల్లా కేంద్రంలో పాద యాత్ర నిర్వ హించి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సూపరింటెం డెట్ జోషికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలు వు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్ని కల సమయంలో ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ల నాయకు రాలు పద్మ, సునీత పాల్గొన్నారు.

బీసీ వెల్ఫేర్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వనపర్తిటౌన్, జనవరి 21 : జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి భీరం రామసుబ్బారెడ్డిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పీడీఎ స్‌యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పవన్‌కుమార్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌కు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ బీసీ వెల్ఫేర్ అధికారిపై అనేక ఆరోప ణలు ఉన్నాయని, అతనికి బీసీ, ఎస్సీ, ఎస్సీ హాస్టళ్లకు ఇన్‌చార్జిగా ఇవ్వడంపై పునర్ పరిశీ లన చేయాలని, జెట్ సోర్సింగ్ నియామకాలలో కూడా ఎలాంటి నోటిఫికేషన్లు వేయ్యకుండా భర్తీ చేశారని అరో పిం చారు. అన్ని విషయాలు పరిశీలించి చర్యలు తీసు కోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తయానా, ప్రవీణ్, రాజ్, గణేశ్, రాజ శేఖర్, రాఘవేందర్ పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

విద్యార్థులకు మెటీరియల్ అందజేస్తున్న బండ్ల జ్యోతి

మల్దకల్, జనవరి 21 : గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులందరూ ఉన్నత లక్ష్యాలను సాధించాలనే తపన ఉండా లని అప్పుడే తాము అనుకున్న వృత్తిలో ఎదుగుతారని ఎమ్మెల్యే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. మంగళవారం మండల కేం ద్రంలోని జెడ్పీ పాఠశాలలో హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్టు అధ్వర్యంలో పదో తర గతి విద్యార్థులకు అంద జేస్తున్న స్టడీ మె టీరియ ల్‌ను ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎం ఈవో సురేశ్, సంస్థ నిర్వాహకులు రత్నసింహా డ్డి, దేవేం దర్ రెడ్డి, మాజీ సర్పం చు యాకోబు, నరేందర్, మధు, తిమ్మరాజు, ఉపా ధ్యా యులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

వనపర్తి టౌన్, జనవరి 21 : 317 జీవో ద్వారా స్థాని కత కోల్పోయి వేరే జిల్లాకు కేటాయించిన ఉపా ధ్యాయ ఉద్యో గులందరికీ న్యాయం చేయాలని పీఆర్టీయూ తెలం గాణ జిల్లా అధ్య క్షుడు మహిపాల్‌రెడ్డి మంగళవారం ప్రకట నలో ప్రభుత్వాన్ని కోరారు. స్పాజ్ ద్వారా 834మంది ఉపా ధ్యాయులు తిరిగి కేటాయిం చడం అభినంద నీయమని, పోరా టాల ద్వారా సాధిం చుకున్నమన్నారు. స్పాజ్ బది లీ లతో పాటు స్థానికత కోల్పోయిన మిగిలిన ఉపాధ్యా యు లకు జిల్లాలో కేటా యించి న్యాయం చేయాలని ప్రభు త్వాన్ని కోరారు.

మహానీయుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అయిజ, జనవరి 21 : పట్ట ణంలోని ప్రధాన కూడళ్లలో మహా నీయుల విగ్రహాలను ఏర్పాటు చేసేం దుకు స్థలం కే టాయించాలని మున్సిపల్ కమిషనర్ రాజయ్యను అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అం దజేశారు. మహా త్మాజ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే, స్వామి వివేకా నంద, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, వడ్డె ఓబన్న విగ్ర హాలను నెల కొల్పేం దుకు అనుమ తులు మంజూరు చేయాలని కోరారు. అలాగే నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం విగ్రహం ఏర్పా టుకు స్థలం కేటా యించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆంజ నేయులు, రంగు మద్దిలేటి, విజ య్‌కుమార్ డ్డి, భగ త్‌రెడ్డి, అంజిబాబు, ప్రసాద్, కృష్ణ పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి

అయిజ రూరల్, జనవరి 21 : వాహనం నడిపే ప్రతి ఒ క్కరూ హెల్మె ట్‌ను తప్పనిసరిగా విని యోగించుకోవాలని ఇన్‌చార్జి ఎస్సై శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వెంక టాపురం స్టేజీలో వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై తీసు కోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతలో కుటుంబాల పాత్ర కీలకం

అవగాహన కల్పిస్తున్న ఎస్సీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, జనవరి 21 : రోడ్డు భద్రతలో కుటుం బాల పాత్ర కీలకమని ఎస్సీ రావుల గిరి ధ్ అన్నారు. మంగ ళూరం ఎస్సీ కార్యాలయం పరేడ్ మైదానంలో జి ల్లా పోలీస్ అధికారులు, సిబ్బందికి అవగా హన నిర్వహిం చారు. ప్రతి కుటుంబ సభ్యులు పిల్లలు, పెద్దలు అందరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను తగ్గిం చుచ్చు న్నారు. కార్యక్రమంలో సాయుధ దళ అదనపు ఎస్సీ వీరా రెడ్డి, డీఎస్సీ ఉమా మహేశ్వర్, సీఐ నరేశ్, ఎస్సై అప్పల నాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పట్టపగలే చోరీ

వడ్డేపల్లి, జనవరి 21 : వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో నిలిపి ఉంచిన బైక్‌లో పెట్టిన డబ్బును దొంగలు కాజేసిన ఘటన మంగ ళూరం చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే మద్దూరు గ్రామం నుంచి మా బు వలి అతని తండ్రి చిన్న బాలసా హెబ్‌తో కలిసి బైక్‌పై ల క్ష రూపాయాలతో శాంతినగర్‌లోని యూనియన్ బ్యాం కు వచ్చారు. బ్యాంకులో ఆన్ లై న్‌లో ఉందని చెప్పడంతో ఆ డబ్బులు, బ్యాంకు పాసుబుక్కు, ఆధార్, పాన్‌కార్డులను బైక్ కవర్‌లో పెట్టు కొని మధ్యాహ్నం అంబేద్కర్ చౌరస్తాకు వచ్చారు. తండ్రిని బండివద్దే ఉంచి తాను టిఫిన్ చేద్దామని రోడ్డు దాటాడు. ఇంతలోనే ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి వ ద్దునితో మాట్లాడినట్లుగా నటించి డబ్బులు కాజేసి పారి పో యారు. బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పో లీసులు సమీపంలో ఉన్న సీసీ కెమెరాలను పరి శీస్తున్నారు.

ఎస్సీ వర్గీకరణకు రెడ్డి సంఘం నాయకుల మద్దతు

గోపాల్‌పేట, జనవరి 21 : హైదరా బాద్‌లోని సోమా జి గుడ ప్రెస్‌క్ల బ్‌లో మంగ ళూరం రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అధ్య క్షతన ఎస్సీ వర్గీకర ణకు మద్ద తుగా రెడ్డి సదస్సు నిర్వ హించారు. సదస్సుకు మండలం లోని రెడ్డి సంఘం నాయకులు తరలివెళ్లారు. ఈ సంద ర్భంగా వారు అక్కడ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణ మాదిగను కలిసి ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపారు.

వాహనాలకు వేలం

వనపర్తిటౌన్, జనవరి 21 : జిల్లా కేంద్రంలో ఎక్సైజ్ శా ఖ ఆధ్వర్యంలో పట్టుబడిన వాహనాలకు వేలం నిర్వ హిం చినట్లు జిల్లా ఎక్సైజ్ సూపరిం టి డెట్ అధికార